# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 10 పేజీలు - 6 బుధవారం 04 డిసెంబర్ 2024


## తుప్రాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### - బైక్‌ను ఢీకొట్టిన ట్యాంకర్..

**తొలిఅక్షరం/మెదక్, నవంబర్ 3:** బైక్‌ను టిప్పర్ ఢీకొట్టడంతో బైకర్ తీవ్రంగా గాయపడ్డారు. దశరథ్ అనే వ్యక్తి బైక్‌పై మున్సిపల్ ఆఫీస్ వైపు వెళ్తున్నారు. అతని వెనకాలే ఓ టిప్పర్ వస్తున్నది. నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ ఎడమవైపు టర్న్ తీసుకుంటున్నది. అయితే అదేసమయంలో స్ట్రెయిట్‌గా వెళ్తున్న బైక్‌ను గమనించకుండా టిప్పర్ డ్రైవర్ ఎడమవైపు మళ్లారు. దీంతో ద్విచక్ర వాహనంపైనుంచి లారీ వెళ్లిపోయింది. ఈ క్రమంలో బైక్ ట్యాంకర్ పేలడంతో మంటలు చెలరేగాయి. అప్పటికే గాయపడిన దశరథ్‌కు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసి.. అతడిని దవాఖానకు తరలించారు. ఇదంతా సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. ఈ యాక్సిడెంట్ ఎప్పుడు జరిగిందో తెలియనప్పటకీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.



● హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా ● ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు ● నిధులు తెస్తరా? గుజరాత్‌కు వలసపోతారా? ● కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి ● మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం ● ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు ● కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి ● పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్‌దే

● రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్3:** దేశంలో ఢిల్లీ సహా పలు నగరాలు కాలు ష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నా రు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవు తుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతు న్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాట ర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుం డా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరిం చారు. చెరువులు, నాలాలు, కుం టల ఆక్రమణదారులకు హైడ్రాతో భయం పట్టుకుందని అన్నారు.మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.ఎన్ని ని ధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి.రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. మూసీ ప్రక్షా ళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుం చి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి, ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు.మూసీలో నిద్రపోతారో మోదీని తీసుకువస్తారో వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధిం చాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండి పడ్డారు. ఏడ్చే వాళ్ల గురించి తమకు బాధలేదని చెప్పారు. హైదరాబాద్ మునిగిపోతే మోదీ వివరాలు 2లో

## నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

● బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి

● భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు

● చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ



**తొలిఅక్షరం/చండీఘడ్,డిసెంబర్3:** రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు వివరాలు 2లో



## శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్3:** శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ గారి అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతాచారి! జై తెలంగాణ.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

● తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం

● ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ




## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

● బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం ● రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం ● నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం ● ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి





# 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం ● రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు ● ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు ● ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన ● లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్3:** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా వివరాలు 2లో



## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్3:** గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం వివరాలు 2లో

## పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



## పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



**తొలి అక్షరం/హనుమకొండ, నవంబర్ 3:** హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాట ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్3:** మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.



# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో రైజింగ్ పేరుతో మంగళవారం "ప్రజాపాలన-ప్రజా విజయోత్స వాలు' నిర్వహించారు. హైదరాబా ద్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారం భ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గ్రేటర్ పరిధిలో పలు సుందరీకరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పను లకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూ గర్భ సంపుల ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.1 50 కోట్లతో పలు సుందరీకరణ పనులు చేపట్టారు. సీఎం చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీ ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధికి సీఎం శంకు స్థాపన చేశారు. 7 ఫ్లైఓవర్లు, అండ ర్ పాసులకు సీఎం చేతుల మీదు గా శంకుస్థాపన చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. **ప్రపంచంతో మన హైదరాబాద్ పోటీ...** గతేడాది డిసెంబర్ 3నే ప్రజా పాలనకు ప్రజలు తీర్పు ఇచ్చా రని అన్నారు. ప్రపంచంతో హైదరా బాద్ పోటీ పడుతుందని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని నడిపిస్తామ ని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తు న్నామన్నారు. రూ.7వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభి వృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నా రు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చా యని వివరించారు. నగరంలో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రె స్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్టీఆర్, కోట్ల విజ యభాస్కర్‌రెడ్డి నిర్ణయాలతోనే నగరాభివృద్ధి చెందిందని అన్నారు. వైఎస్ హయాం లోనే హైదరాబాద్ కు మెట్రో ప్రతిపాదన వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడిం చారు. అదేవిధంగా అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఐటీ, రియల్ కంపెనీలు వచ్చాయన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ.38 వేల కోట్లతో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణి హారమని అన్నారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని చెప్పారు. మరో పదేళ్లు విస్మరిం చామంటే హైదరాబాద్ కుడా అలా గే అవుతుందన్నారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతు న్నా యన్నారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబో యే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నా మని చెప్పా రు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయ పడుతున్నారన్నారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బీఆర్ఎస్ ఏడుస్తుందని విమ ర్శించారు. మూసీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నాయో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ, హైదరాబాద్ కు కిషన్‌రెడ్డి ఏమి తెచ్చారని నిలదీశా రు. గుజరాత్‌కు మోదీ నిధు లు తీసుకెళుతుంటే కిషన్‌రెడ్డి గుడ్లప్ప గించి చూస్తున్నారని ధ్వజమెత్తా రు. మూసీ పునరుజ్జీవనాన్ని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజ మెత్తారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం.. చిత్తుశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధికి కిషన్‌రెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిధులు తెస్తారో గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పా లని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి నిలదీశారు. మెట్రోకు రూ.3 5 వేల కోట్లు అవసరం అవుతాయ న్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని తెలి పారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి ఎన్ని తెస్తారో చెప్పాలన్నారు. మూసీలో నిద్రపోతారో మోదీని తీసుకు వస్తా రో వాళ్ల ఇష్టమన్నారు. తెలంగాణ కు మాత్రం నిధులు సాధించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం నేతృ త్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. మం త్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉన్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధిపై ఉపసంఘానికి బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపాదనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మేధావులు కూడా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటాం అంటే ఓప్పు కోమని హెచ్చరిం చారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబా దీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాం లోనే వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

**● బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం ● రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం ● నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం**
**● ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్3:** భవనాలు, లేఅవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఎఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

**● తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం**
**● ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్3:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమగ్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది.కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరేఖ, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.

# తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

(మొదటి పేజీ తరువాయి)



అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీతో మరొక ఎమ్మెల్సీ భేటీ

- ఎమ్మెల్సీ కవితతో, పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ
- ప్రజలతో మమేకమై నిత్యం ప్రజల్లో ఉంటున్నందుకు నవీన్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత అభినందనలు



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 03:** ఉమ్మడి పాలమూరు నియోజకవర్గ ప్రజలతో నిత్యం కలిసి ఉంటూ, ప్రజా సమస్యలను తనదైన శైలిలో తీర్చుకుంటూ ముందుకు వెళుతున్న పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అభినందించారు. పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది. ఈ మర్యాదపూర్వక భేటీలో పార్టీ విషయాలను, నియోజకవర్గ విషయాలను, ప్రజా సమస్యలను పరస్పరం చర్చించుకున్నారు.

# రుణమాఫీ చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం



**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 03:** రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలుగా రుణమాఫీ చేసిన నర్సింహులపేట మండల పరిధిలోని గ్రామాలలో రెండు లక్షల లోపు ఉన్న 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు తక్షణమే రుణమాఫీ చేయాలని నర్సింహులపెట అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం నుంచి ప్రకటన రాకపోతే నిరాహార దీక్షలకు పూనుకుంటాం అన్ని అర్హతలు ఉన్నప్పటికీ బ్యాంకర్ల నిర్లక్ష్యం తోటి ఒకరి ఆధార్ కార్డును మరొకరి ఎకౌంటుకు జత చేసి అధికారులు చేసిన తప్పిదాలకు రైతులను బలి చేస్తున్నారు. ఒకరి కుటుంబంతో ఒకరికి సంబంధం లేనప్పటికీ అందర్నీ ఒకే కుటుంబం యూనిట్ గా చేసి రైతులను నష్టపరుస్తున్నారు తక్షణమే సమస్యలను పరిష్కరించి రుణమాఫీ చేయాలి లేనియెడల మండల కేంద్రంలో రైతులతో కలిసి దీక్షలు చేపడతాం ఈ కార్యక్రమంలో మందుల యాకూబ్ బయ్యా మహేష్ సురేష్ భాస్కర్ యాకన్న పాల్గొన్నారు.

# ముగిసిన భూటాన్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్

- తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.నర్సింగరావు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 03:** నవంబర్ 28 నుండి డిసెంబర్ 3 వరకు ఇంటర్నేషనల్ స్టడీ టూర్ మొదటి సారి భూటాన్‌లో నిర్వహించినట్లు తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. జ్ఞానం పెంపొందించుకునేందుకు ఎలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మంగళవారం టూర్ ముగించుకొని హైదరాబాద్ చేరుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర కోశాధికారి కే.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కేవీ రమణ మూర్తి, బీ.దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శి జీ.నాగరాజు, సీనియర్ సభ్యులు తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.



# రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ సైన్స్ షేర్‌కి ఏకశిల విద్యార్థులు

- ఏకశిల విద్యా సంస్థల అధినేత డాక్టర్ తిరుపతిరెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 03:** విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ సైన్స్ షేర్ పోటీలకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డాక్టర్ తిరుపతి రెడ్డి అన్నారు.అయినవోలు మండలం ఖమ్మం హైవేలోని ఏకశిలా సిబిఎస్ఈ అండ్ స్టేట్ స్కూల్ లో హన్మకొండ జిల్లా విద్యాశాఖ నిర్వహించిన పోటీలలో విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా ఏకశిలా ప్రిన్సిపాల్ ఎండి బాబా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణం లో గాలి ఎలా వ్యాపించి ఉందో నిజజీవితంలో సైన్స్ కూడా ఇలా ఉందినీ. ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ యుగమని సెంటిపిక్ కోణంలో విద్యా నార్జించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తేదీ 28 నుండి 30 నవంబర్ వరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ మరియు సైన్స్ షేర్ పోటీల్లో వివిధ ప్రభుత్వం మరియు ప్రైవేట్ పాఠశాల నుండి అనేక విభాగాలలో సుమారు 500 ప్రాజెక్టులు పోటీ పడగా రాష్ట్ర స్థాయి స్పైర్ పోటీలకు ఎంపికైన ఏకశిల విద్యార్థిని కె జెస్సి 8వ. తరగతి ప్రదర్శించిన ఏ గ్లోవ్ ఫర్ వుమేన్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు జిల్లా స్థాయి సైన్స్ షేర్ 8వ తరగతి చెందిన ఎస్ రితిక సింపుల్ డైనేజ్ సిస్టం ప్రాజెక్టుతో ప్రథమ స్థానం సాధించిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికగా కాగా









10వ తరగతి చెందిన ఏ సాయిరాం మ్యాథమెటికల్ మాడలింగ్ ప్రాజెక్టుతో జిల్లాస్థాయి సైన్స్ షేర్ లో ద్వితీయ స్థానం సాధించారు. అని సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఏకశిలా ప్రిన్సిపాల్ ఎండి బాబా మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక ప్రయోజశాలలు ఏర్పాటు చేసి నిష్టత్తులైన అధ్యాపకులనే శాస్త్రీయ విధానాలని బోధించేస్తున్నామని రాబోయే నవభారతమని యువ సైంటిస్టులుగా తయారు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె రవి కిరణ్, గైడ్ టీచర్స్, ఎస్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిలో పిఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి - కళావతి బాయి



**తొలి అక్షరం/ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్,డిసెంబర్ 3:** ఫార్మసికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతి బాయి తెలిపారు. ఫార్మసి పూర్తి చేస్తే ఉపాధి దొరకడంతో పాటు సేవా రంగంలో ఉన్న తృప్తి కలుగుతుందన్నారు. పరిశ సీతా రత్నం చారిటబుల్ ట్రస్టు తరుపున మంగళవారం కొణిజర్ల మండలం తుమ్మల పల్లికి చెందిన బి ఫార్మసి విద్యార్థిని పందిళ్ల ఉషారాణికి రూ. 20వేల చెక్కును అందజేశారు. పిఎస్ఆర్ ట్రస్టు ఉషారాణికి -మూడు సంవత్సరాల నుండి చదువు నిమిత్తం ప్రతి యేటా రూ.20వేలను అందిస్తుంది. ఈ సందర్భంగా కళావతిబాయి మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి పిఎస్ఆర్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉత్తమ -విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ట్రస్టు దోహదపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిస్తే ఉపాధికి కొరత లేదన్నారు. పిఎస్ఆర్ ట్రస్టు విద్యా సేవలో మరింత పురోగమించాలన్నారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ.. విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, వివిధ సాంకేతిక కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న వారికి ఆర్థిక చేయూత అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో డాక్టర్ సైదులు, ఉషారాణి తల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, నగర మేయర్,కమిషనర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్3:** ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో రూ.23.50లక్షలతో నిర్మించిన ఈఫిల్ టవర్,కాజిపేట జంక్షన్ వద్ద రూ.28లక్షలతో జంక్షన్ సుందరికరణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,బాల్దీయ మేయర్ గుండు సుధారాణి,కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారభించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,అభిమానులు,అధికారులు పాల్గొన్నారు.



# పలు హాస్టల్లో తనిఖీ చేసిన లోకల్ బాడీ అదనపు జిల్లా కలెక్టర్ లెనిన్





**తొలి అక్షరం/నర్సింహులపేట డిసెంబర్ 03:** నర్సింహులపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్,బీసీ హాస్టల్,కేజీబీవీ విద్యాలయంను తనిఖీ చేసిన లోకల్ బాడీ అదనపు జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో..ఈ సందర్భంగా వసతి గృహం లోని డైనింగ్ , హాల్ కిచెన్ షెడ్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్ , పరిశీలించారు, నిరంతర విద్యుత్ సదుపాయం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, భోజనం సిద్ధం చేసే నిత్యవసర వస్తువులను స్టోర్ రూమ్ లో జాగ్రత్తగా పరిశుభ్రంగా భద్రపరచాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, సూచించారు, మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు, వంటశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచిస్తూ, నిరంతరం విద్యార్థులను, సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు, వసతి గృహంలోని సీసీ కెమెరాల పనితీరులు పరిశీలించారు, రాత్రివేళలో విష క్రిమి కీటకాలు విషసర్పాలు, రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ నాగరాజు. ఎంపీడీవో కే ఎంపీటీవో కిన్నెర యాదయ్య. మండల ఇన్చార్జి ఎంఈఓ రామ్మోహన్ తో పాటు తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ రక్షణకు ఓటే సరైన ఆయుధం..!!

- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్

**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)డిసెంబర్ 3:** రాజ్యంగ రక్షణకు ఓటే సరైన ఆయుధం అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు. మంగళ వారం బిఎస్పీ మహబూబాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా రెండు అసెంబ్లీ నియోజక వర్గ నాయకులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా రాజకీయ శిక్షణ తరగతులను గంగ పుత్ర భవన్ లో జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించగా నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ "బహుజన్ మూవ్మెంట్"అనే అంశ పై శిక్షణ నిర్వహించగా,తొలుత మహాత్మా పూలే, డాక్టర్ అంబెడ్కర్, మాన్యావర్ కాన్షీరాం చిత్ర పటాలకు పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగం అమలు రాకముందు బీసీ,ఎస్సీ, ఎస్టీలు,అన్ని కులాల మహిళలు ఎలాంటి హక్కులు అవకాశాలు అధికారాలు లేని రెండు కాళ్ళ జంతువుల మాదిరి గా బ్రతికే వారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో డాక్టర్ అంబెడ్కర్ అనే మహానుభావుడు ఎంతో శ్రమకోర్చి రాజ్యాంగము ను రాయడం వల్ల అన్ని కులాలు మతాల ప్రజలు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం తో జీవిస్తున్నారని ఆయన అన్నారు. అలాంటి మనల్ని మళ్ళీ బానిసలను చేసేందుకు డాక్టర్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటును కొనుక్కొని కుట్ర పూనిన పాలకుల దుర్మార్గాన్ని ఎండ గట్టాలంటే మళ్ళీ ఓటునే ఆయధంగా వాడుకుని రాజ్యాంగ రక్షణకు పోరాటం చేసే బిఎస్పి కి ఒక ఓటు, ఒక నోటు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ, రాజ్యాంగ రక్షణ లక్ష్యంగా పార్టీ నీ బలోపేతం చేసి ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ లు ఎల్ విజయకాంత్, దార ప్రసాద్ రావు,ఉపాధ్యక్షులు తగరం నాగన్న, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, కోశాధికారి తప్పెట్ల చాణక్య, ఐతం ఉపేందర్, తప్పెట్లా కృష్ణవేణీ, గుగులోత్ నరేష్ నాయక్, భాషిపంగు మహేందర్ , గులగట్టు హేమంత్, కొండ్ర అరుణ్, వి .సాగర్, ఏ రాంబాబు, బాసు నాయక్ జింక కృష్ణమూర్తి, సువార్త తదితరుల పాల్గొన్నారు.



# తెలంగాణ తొలి అమరుడు దాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి...








**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 3:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద తొలి తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.సి.సి. సభ్యులు శ్రీ గుగులోత్ దస్రూ నాయక్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి శ్రీకాంతాచారి ఆత్మ బలిదానం కీలక సంఘటనగా మారిందని, తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రం చేసిందని తెలిపారు. మండల ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మాంకాల కట్టమల్లు గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, 10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని తెలిపారు. మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీ షేక్ ఖాదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగంచేసిన గొప్ప వీరుడని , మంటల్లో కాలిపోతూ తెలంగాణ నినాదాన్ని విడవని త్యాగశీలి అని, శ్రీకాంతాచారి ఆత్మబలిదానం మరియు కేసముద్రం మణుగూరు ప్యాసింజర్ దహన ఘటనలు తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పియాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ భట్టు శీను, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు బాణాల నాగరాజు, కొలిపాక వెంకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, సాంస్కృతిక విభాగం కళాకారుడు వంగాల అశోక్, గాండ్ల మలేందర్, సామల లక్ష్మీనారాయణ, వెంకట రమణ, నాగరబోయిన చంద్రకళ పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న అంగోతు వీరాసింగ్..




**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 3:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలానికి చెందిన అంగోతు వీరాసింగ్ వారి తల్లిదండ్రులు ద్వాలమ్మ మంగ్య నాయక్, చిన్నకుమారుడు వీరాసింగ్ 1982 /మార్చి20/ ధర్మత0డ (పాపయ్యపేట ) గ్రామంలో జన్మించారు 2001 నుండి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ యూత్ మండల మరియు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గా 2019 ధర్మతాండ తొలి సర్పంచ్ గా అరుణ వీరాసింగ్ ఎన్నికయ్యారు తెలంగాణ మలిదశ ఉద్యంలో 2009 నుండి అనేక కార్యక్రల్లో చురుకుగా పాల్గొంటూ అనేకసార్లు, అరెస్టులు, బైండోవర్స్,లాటిలదెబ్బలకు ,తూటాలకు భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించడం జరిగింది లితెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,చేస్తున్న పోరాటానికి మద్దతు గా తెలంగాణ ఆత్మగౌరం , సంక్షేమం కోసం,నాపై నమ్మకం తో నన్ను రాష్ట్ర కార్యదర్శి గా నియమించిందుకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ అడ్వకేట్ , నియామక పత్రం అందజేశారు

# గత బకాయిలు చెల్లించాలి ఆశాలతో సర్వేలు చేయించాలి..!!

- తెలంగాణ ఆశా వర్కర్ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి..
- నేటి కలెక్టర్ ఆఫీసు ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి..

**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 3:** గత బకాయిలు డబ్బులు చెల్లించాకే ఆశాలతో లెప్రసీ సర్వేలు చేయించాలని తెలంగాణ ఆశా వర్కర్ల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవి డిమాండ్ చేశారు. మంగళ వారం నెల్లికుదురు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన సమావేశానికి సిఐటియు నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాసు మాధవి ముఖ్య అథిదిగా పాల్గొన్ని మాట్లాడుతూ,ఆశా వర్కర్లకు గత సర్వేల బకాయి డబ్బులుపెండింగ్‌లో ఉండగా నేడు సర్వే సర్వే చేయించడం చాలావిడ్డూరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.9,900/- లు పారితోషి కాలు చెల్లించి, ఇందులోనే అన్ని అదనపు పనులు చేయించుకోవాలని చూస్తున్నదని విమర్శించారు. రెండు సంవత్సరాలుగా లెప్రసీ సర్వేలు, పల్స్ పోలియో చేయించి నేటికీ డబ్బులు ఇవ్వలేదని వెల్లడిం చారు.ఒక వైపు రాష్ట్ర అధికారులు డబ్బులు పంపామని చెపుతుండగా మరో వైపు జిల్లా అధికారులు మాత్రం డబ్బులు రాలేదని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు .రెండు సంవత్సరాలుగా డబ్బులు చెల్లించకపోవడం వలన ఆశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం లెప్రసీ సర్వే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బకాయిలు చెల్లించి సర్వేలు చేయించాలని లేని యెడల 4వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని ఆశలకు పిలుపునిచ్చారు.స్థానిక వైద్యాధికారి శారదకు బకాయిల చెల్లింపునకు వినతి పత్రాన్ని అందజేశారు.సిఐటియు అనుబంధ ఆశా యూనియన్ నాయకులు మహేశ్వరి అదిలక్ష్మీ స్వరూప.సుజాత కవిత. సునీత కౌసల్య నాయకులు బాబుగౌడ్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నూతన గ్రామ పార్టీ ఎన్నిక

- గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్







**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 03:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ ఆదేశాల మేరకు సీనియర్ మండల నాయకులు పెద్దనాగరం గ్రామ అధ్యక్షులు శేరి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దనాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యవర్గ కమిటీని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశం లో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చెలమల్ల నరేష్ ఉపాధ్యక్షులు మందుల రఘు.కార్యదర్శి ఎన్నమల్ల రవి ప్రధాన కార్యదర్శి నాగన్న బోయిన గౌరయ్య.కోశాధికారి దువ్వ సురేష్ గ్రామ కిసాన్ సేల్ అధ్యక్షులు బొక్క జగన్మోహన్ రెడ్డి కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు చలమల్ల మురళి గౌరవ సలహాదారులు చలమల్ల వీరస్వామి,గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చిత్తనూరి నాగరాజ్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్‌యూత్ ఉపాధ్యక్షులు దువ్వ పవన్ గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుస్స సుగుణమ్మ మహిళా ఉపాధ్యక్షురాలు గౌరెపాటిప్రమీల కార్యవర్గ సభ్యులు చిత్తనూరి నరేష్ కొమ్ము ఉపేందర్ .కూరాకుల నాగరాజ్. జిల్లోజు నాగేంద్ర చారి .చింతోజు రమేష్.యనమల్ల రాజు నల్లగంటి ఉపేందర్ గంట కొమురెల్లి బేత మల్ల నరసయ్య పాక ఐలయ్య గాడుదుల వెంకన్న సన్నాఫ్ మల్లయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఏకగ్రీవ తీర్మానం చేశారుప్రస్తుతం పెద్ద నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న శేరీ రామకృష్ణ తన పదవికి రాజీనామా చేశారు.శేరి రామకృష్ణ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతారు.పెదనాగరం గ్రామంలో ఎన్నుకున్న నూతన కమిటీని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ప్రభుత్వ విప్ కు నూతన సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ "1064" ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తొలి అక్షరం/ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, డిసెంబర్ 3:** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 విస్తృత ప్రచార నిమిత్తం రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. లంచం ఇవ్వవద్దని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధి కి అవినీతి ఆటంకమని, అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. సమాచారానికి రాష్ట్ర ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ 9154388989/ 040-23251555, వాట్సాప్ నెంబర్ 9440446106, ఇ-మెయిల్ dg_acb@telangana.gov.in, ఖమ్మం రేంజ్ 915438 8981/ 0874-2228663, ఇ-మెయిల్ dsp_acb_kmm@ telangana.gov.inను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పీ వై. రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

- విజయోత్సవాల సందర్భంగా స్టేడియం నుండి మున్సిపాలిటీ వరకు 2కె రన్
- మున్సిపల్ ఆఫీస్‌లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు
- 2కె రన్‌లో పాల్గొన్న షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 03:** ప్రజా పాలన విజయోత్సవాల ప్రోగ్రాము లో భాగంగా ఈరోజు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో షాద్నగర్ లోని స్టేడియం నుండి మునిసిపల్ ఆఫీస్ వరకు 2కె రన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. 2కే రన్ ప్రోగ్రాము ను షాద్ నగర్ శాసన సభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. షాద్నగర్ చౌరస్తాలో ప్రజా పాలన విజయోత్సవాల స్లొగన్స్ చెపుతూ, తిరిగి మునిసిపల్ ఆఫీస్ వరకు 2కే రన్ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నరేందర్, మునిసిపల్ కమిషనర్ శ్రీ వెంకన్న, షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి, మార్కెట్ చైర్మన్, మార్కెట్ వైస్ చైర్మన్, ఎంఈఓ, మునిసిపల్ కౌన్సిలర్లు, పొలిటికల్ లీడర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది, స్కూలు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. తరువాత షాద్నగర్ మున్సిపల్ సిబ్బందికి మునిసిపల్ ఆఫీస్ పరిధిలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. మునిసిపల్ సిబ్బంది మరియు వర్కర్స్ మొత్తం 142 మందికి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో ప్రతి ఒక్కరికి బి.పి, షుగరు మరియు సీ.బీ.పీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. వర్క్ వర్కర్స్ కి కావలసిన యొక్క మందులు కూడా ఇవ్వడం జరిగింది అని హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు తెలియజేశారు. మెడికల్ క్యాంపులో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ ముస్తాకిన్, డాక్టర్ బిందు, డాక్టర్ స్వేత, హెల్త్ సూపర్వైజర్ చంద్రకాళ, ల్యాబ్ టెక్నీషియన్స్ వెంకట ముని, అశోక్, శివ, ఏఎన్ఎంలు నిర్మల, లక్ష్మి, కవిత, శ్రీలత మరియు ఆశాలు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు భూమి పరిశీలన చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/కురవి డిసెంబర్ 3:** కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామశివారు లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి 22 ఎకరాల స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.. ఈనెల 8న అయ్యగారిపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంఖుస్థాపన కార్యక్రమం..

# విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే: కరీంనగర్ కమిషనర్...

**తొలి అక్షరం/కరీంనగర్, డిసెంబర్ 03:** కరీంనగర్ నగరపాలిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ నగర్ చౌరస్తా మీదుగా సర్కస్ గ్రౌండ్ వరకు సాగిన 2కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**తొలి అక్షరం/టేకుమట్ల, డిసెంబర్ 3:** టేకుమట్ల మండల వనరుల కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల స్థాయి లో దివ్యంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల మండల విద్యాధికారి సుధాకర్ గారు పాల్గొని ప్రసంగించారు, సమాజం మరియు దేశ అభివృద్ధిలో దివ్యాంగులు కూడా తమ హక్కులు కాపాడుకుంటూ అభివృద్ధిలో దోహదం చేయాలని కోరారు దివ్యాంగులు ఎప్పుడు న్యూనత భావానికి లోను కాకుండా ధైర్యంగా గొప్పవాళ్ళను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి అన్ని రంగాల్లో ముందుండాలని వారికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహకరించాలని కోరారు ఈ సందర్భంగా నిర్వాహకులు నరేష్, మరియు రాజు గార్లు దివ్యంగ విద్యార్థులకి ఆటల పోటీలు నిర్వహించారు, ఈ ఆటల పోటీల లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు, అరటిపండ్లు, పంపిణీ చేశారు. మండల విద్యాధికారి , సి సుధాకర్, నిర్వాహకులు నరేష్ , రాజు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, నెరుపటి ఆనంద్, కవిత, పంకజ, అనిత, ప్రకాష్, వింధ్యారాణి, తిరుపతి, కృష్ణారావు, రంగారెడ్డిలు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం గురించి ఎదురుచూపు

**తొలి అక్షరం/రామడుగు, డిసెంబర్ 3:** రామడుగులోని గుండి గ్రామానికి చెందిన రిజ్వాన్ గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రతి రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయాలని డాక్టర్లుఅంటున్నారు. ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. కావున దయచేసి ప్రతి ఒక్కరూ తమకి తోచినంత సహాయం చేయగలరని కోరుతున్నాడు. సహాయం చేయవలసిన వారు9885425248 నెంబర్ కి ఫోన్ పే చేయగలరని కోరుతున్నాడు.

# భారతదేశపు మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి

## - నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ACS రాజు

**తొలి అక్షరం/జగిత్యాల, డిసెంబర్ 3 :** జగిత్యాల పట్టణంలోని భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో శాశ్వతమైన ముద్ర వేసే జాతీయ నాయకుడు చాలా అరుదుగా వస్తారు. అతను దాని ప్రజల విధిని రూపొందించడానికి దేశం యొక్క వర్తమానాన్ని రూపొందిస్తాడు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అలాంటి వారిలో ఒకరు.భారత రాష్ట్రపతిగా ఎన్నికై, స్వాతంత్ర్యం వచ్చిన వేళ, రెండుసార్లు అత్యున్నత పదవిని అలంకరించిన ఏకైక వ్యక్తి. సాహసోపేతమైన స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు అని అన్నారు.ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటాము.ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెళ్ళి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్, వేముల దేవారజం, రామచంద్రం, చిట్ల గంగాధర్, ప్రసాద్ రావు, బొందుకురి శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం , కొత్తకొండ బలన్నా తదితరులుపాల్గొన్నారు.

# నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

- వైఎస్ఆర్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి
- సీఎం. కప్ పోస్టర్, లోగోను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల






**తొలి అక్షరం/ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్,డిసెంబర్ 3:** ఖమ్మం నగరంలో విలీనమైన, నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మంత్రి ఖమ్మం మున్సిపల్ పరిధిలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 4 కోట్ల 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వైయస్సార్ కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు ఈనాడు కార్యాలయం వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మంత్రి ఖమ్మం ఆర్టీసి అధికారులను చరవాణిలో ఆదేశించారు. ఎస్.ఆర్. గార్డెన్స్ నుంచి వై.ఎస్.ఆర్. నగర్ కాలనీ వైపు నుండి మండలానికి వెళ్ళే రోడ్డులో బస్సులు లేక పాఠశాల విద్యార్థినులు, మహిళలకు ఇబ్బంది ఉన్నందున ప్రత్యేకంగా బస్సు వేయాలని మంత్రి సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న పేదల కాలనీలు, నగరంలో నూతనంగా విలీనమైన గ్రామాల దగ్గర మౌళిక వసతులు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, దానిని నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రితో చర్చించి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు తెచ్చామని అన్నారు.వైయస్సార్ కాలనీలో ప్రజలకు ఉన్న విద్యుత్ కనెక్షన్ల సమస్య పరిష్కరించాలని, మున్సిపల్ అధికారులు సక్రమమైన ఇండ్లకు ఇంటి నెంబర్ వెంటనే కేటాయించాలని మంత్రి సూచించారు. గత 5 సంవత్సరాల కాలంలో అనేక అరాచకాలు జరిగాయని, వీటిని విచారించి న్యాయంగా ఉన్న వారికి తప్పనిసరిగా వసతులు కల్పించాలని అన్నారు. అనంతరం సిఎం కప్ క్రీడా పోటీల పోస్టర్, లోగో లను మంత్రి ఆవిష్కరించారు.పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తయారు చేయటమే లక్ష్యంగా సీఎం కప్పును ప్రవేశపెట్టడం జరిగినదని, రానున్న కాలంలో ఖమ్మం జిల్లా నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారుచేయడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. కావున గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల క్రీడాకారులందరూ ఈ "సియం కప్" పోటీల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలు జారి బస్సు కిందపడిన విద్యార్థిని...



**తొలి అక్షరం/మెదక్‌డిసెంబర్ 03:** మెదక్ జిల్లాలో మంగళవారం రోజు మధ్యాహ్నం విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు కింద పడి విద్యార్థినికి తీవ్రగాయాలు అయ్యాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్ లో రికార్డు అయ్యాయి. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నార్సింగి చౌరస్తాలో మహాలక్ష్మి పథకంలో భాగమైన ఫ్రీ బస్సు పథకానికి నిబంధన నియంత్రణ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులో ఎక్కువ మంది ప్రయాణిస్తూ ఫుట్‌బోర్డుపై నుండి బోడ అఖిల 16 అనే విద్యార్థిని బస్సు కింద పడి ఆమె కాళ్లపై నుండి బస్సు వెళ్లడంతో విద్యార్థినికి తీవ్ర గాయాల పాలయ్యింది. ఆమెతో పాటు మరో విద్యార్థికి కూడా గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు.ఇప్పటికైనా ప్రభుత్వం,ఆర్టీసీ ప్రజా రవాణా యంత్రాంగం నివారణ చర్యలు చేపట్టి ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజలు భావిస్తున్నారు.

# ఏడాదిలో పరుగులు పెట్టిన పాలన

- డిసిసి ఉపాధ్యక్షులు గూగ్లోత్ బాలాజీ నాయక్
- అంబేద్కర్ సెంటర్లో స్వీట్లు పంపిణీ చేసిన నేతలు





**తొలి అక్షరం/నెల్లికుదురు డిసెంబర్ 3:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ నాయక్ ల ఏడాదిపాలనలో అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ ఆనంద వ్యక్తం చేశారు. మంగళవారం నెల్లికుదురు మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పండుగ వాతా వరణం నెలకొంది. బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనల లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు పరిచిన ఘనత దేశంలో రేవంత్ రెడ్డికి దక్కిందని,అభివృద్ధిని చూసి ఓరవలేనివారు ప్రభుత్వంపై బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ను అమలు పరచడంలో చిత్తశుద్ధితో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ తొర్రూర్ వ్యవసాయం మార్కెట్ తెలంగాణ రాష్ట్ర మలిదశ తొలి వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి బానోత్ బాలాజీ నాయక్ జాగిరి యాక సాయిలు కుమ్మరి కుంట్ల మౌనేందర్ ఆవుల వెంకటేశ్వర్లు గూగులోత్ భాస్కర్ గుగులోతు రాజు గుగులోత్ శీను గుగులోతు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవరోజు ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ

- పాల్గొన్న మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు








**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, బోడుప్పల్, డిసెంబర్ 3:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రజపాలన విజయోత్సవాలలో భాగముగా 3 వ రోజు అర్బన్ డే కార్యక్రములు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయం నుండి మల్లన్న టెంపుల్ చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీ లో మేయర్, కమీషనర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, నగర పాలక అధికారులు, సిబ్బంది, జిల్లా పరిషత్ స్కూల్, లోటస్ ల్యాప్ స్కూల్ విద్యార్థులు, స్వయం సహాయక సంఘ సభ్యులు,ప్రజలు సుమారుగా 1000 మంది పాల్గొన్నారు. అనంతరం అభయ హాస్పిటల్ వారి సౌజన్యముతో ఉచిత వైద్య శిబిరం, శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యములో ఉచిత కంటి పరీక్ష శిబిరం లను మేయర్, కమీషనర్ ప్రారంభించారు.తదుపరి %బాబా% గార్డెన్ ఫంక్షన్ హాల్ యందు తెలంగాణ విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రములు, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో మేయర్ అజయ్ యాదవ్, ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానిచడం జరిగినది. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో మేయర్ తోటకూరి అజయ్ యాదవ్, కమీషనర్ రామలింగం,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ కార్పొరేటర్లు,డి. ఇ. ఇ. చిరంజీవులు, రెవిన్యూ అధికారి విజయందర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్లు నారాయణ రెడ్డి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన చైర్మన్



**తొలి అక్షరం/కోరుట్ల డిసెంబర్ 3:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యాడ్ ను వ్యవసాయ కమిటీ చై ర్మన్ కూన గోవర్ధన్ పరిశీలించారు అనంతరం చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ రైతులకు బార్దన్ సం చులు తక్కువ ఉండడంతో ఉన్న తాధికారితో మాట్లాడి బుధవారం 3000 బార్దన్ సంచులు మార్కెట్ యార్డ్ కు వస్తాయని అన్నారు అ లాగే రైతులకు ఏ ఇబ్బంది కలగ కుండా చూడాలని వడ్ల కొనుగోలు సొసైటీ అధికారులు తెలిపారు రై తులను అడిగి వారి సమస్యలు తె లుసుకున్నారు.కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి సూపర్వై జర్ హరికృష్ణ కంప్యూటర్ ఆపరే టర్ సతీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# విశ్వేశ్వర్ రావుకి నివేదిక సమర్పించిన పరాంకుశం రఘునారాయణ...

**తొలి అక్షరం/మహబూబాద్ , డిసెంబర్ 03:** మహబూబాద్ ప్రభుత్వ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు, ప్రత్యామ్నాయాలపై తాను రాసిన వ్యాసాల సంపుటి సమర్పణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వరరావుతో భేటీ అనంతరం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులైన విశ్వేశ్వర్ రావుకి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరాంకుశం రఘునారాయణ గత సం.కాలంగా విద్యా సంబధిత సవాళు –ప్రత్యామ్నాయాల దిశగా తొమ్మిది ప్రధాన అంశాలపై తాను రాసిన, పలు దినపత్రికలలో ప్రచురితమైన ప్రభుత్వ విద్యా విధానం సంస్కరణల అనివార్యత, విద్యా కమిషన్ ముందున్న సవాళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమం ఓ పరిశీలన, ప్రభుత్వ బడిని కాపాడు కుందాం రండి కదలండి, నేటి శాసనకర్తలంతా ఒకనాటి ప్రభుత్వ పాఠశాల అభ్యాసకులే, ప్రభుత్వ విద్యారంగం నూతన ఒరవడి దిశగా తొలి అడుగుల దృక్కోణం ఓ పరిశీలన. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులారా లెండి ఉద్యమించండి. విద్యార్థిగా రాణించాలంటే ప్రగతి నిచ్చెనయే ఓ సాధన మవ్వాలి, మన బడిని ప్రేమిద్దాం, అభిమానిద్దాం, తదితర అంశాల నివేదికను ఆయనకు సమర్పించారు.



# గని ప్రమాదంలో కార్మికుడు మృతి...

- ఇసుక బంకర్‌లో పడి హెడ్ ఓవర్ మెన్ మృతి..!



**తొలి అక్షరం/గోదావరిఖని: డిసెంబర్3:** పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలోని సెవెన్ LEP గనిలో ఘోర ప్రమాదం సంబవించింది. ఇసుక బంకర్ పరిశీలనకు వెళ్లిన హెడ్ ఓవర్ మెన్ తీట్ల సత్యనారాయణ ప్రమాదవశాత్తు కాలుజారి ఇసుక బంకర్ లో పడిపోయాడు. పైన ఉన్న ఇసుక కుప్ప కూలి పడడంతో ఊపిరాడక ఇసుక బంకర్ లోనే మృత్యువాత పడ్డాడు.ప్రమాద విషయం తెలుసుకున్న సింగరేణి యాజమాన్యం బంకర్ నుండి సత్యనారాయణ ను వెలికి తీసేందుకు రెస్క్యూ సిబ్బంది ద్వారా ముమ్మర ప్రయత్నాలు చేసింది. సత్యనారాయణ ప్రాణాలను కాపాడేందుకు రెస్క్యూ సిబ్బంది కూడా తీవ్రంగా ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. అంతిమంగా రెస్క్యూ సిబ్బంది సత్యనారాయణ మృతదేహాన్ని కనుగొని వెలుపలికి తీసుకోచ్చారు. అయితే సెవెన్ LEP గనిని యాజమాన్యం గతంలోనే మూసివేసి పర్యాటక మైన్ గా తీర్చిదిద్దింది. ఈ నేపథ్యంలో సాండ్ బంకర్ ను క్లీన్ చేయించే క్రమంలో సత్యనారాయణ అనూహ్యంగా ప్రమాదానికి గురై ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చింది. కాగా, ప్రమాద స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించారు. సింగరేణిలో రక్షణ చర్యలు లోపించడం మూలంగానే తరచూ ప్రమాదాలు సంభవిస్తూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని ఎమ్మెల్యేతో పాటు కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# సంగారెడ్డి జిల్లాలో జోరుగా కల్తీ కల్లు

**తొలి అక్షరం/సంగారెడ్డి: డిసెంబర్ 03:** సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తయారీ విచ్చల విడిగా సాగుతోంది. కల్తీ కల్లు తాగిన వారు ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటూ ఉండ గా.. కల్లు తయారీదారులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. డైజీ ఫామ్,ఆల్ఫోజోలాం వంటి మత్తు పదార్థాలు కలిపి కల్తీ కల్లును తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ కల్లుపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడుతు న్నారు. దీంతో కల్లు తయా రీదారులు రెచ్చిపోయి మరీ కల్తీ కల్లును తయారు చేస్తున్నారు.సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు యధేచ్ఛగా తయారవు తోంది. రోజూ కొన్ని వేల లీటర్ల కల్తీ కల్లు తయారై జనం మధ్యకు వెళ్తోంది. మత్తు పదార్థాలను కలిపి కల్లు తయారు చేస్తున్నారు. జిల్లాలో 40 వరకు కల్లు డిపోలు ఉన్నాయి. ఈ 40 డిపోల నుంచి నిత్యం వేలాది సీసాల కల్తీ కల్లు జనం మధ్యకు వెళ్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప మిగతా టైమ్ లో అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.సంగారెడ్డి జిల్లాలో పెద్దగా తాటి,ఈత చెట్లు లేవు. కానీ ఇంత కల్లు ఎక్కడి నుంచి వస్తోంది అన్నది మాత్రం కొంచెం సందేహించాల్సిందే. పెద్ద పెద్ద డబ్బాల్లో కల్తీ కల్లును తయారు చేసి జనంలోకి వదులుతున్నారు. ఈ కల్తీ కల్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.కొన్ని సందర్భాల్లో ప్రాణాలే పోతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించాలి. అసలు ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి.ఎన్ని తాటి చెట్లు ఉన్నాయి. ఎంత దిగుబడి వస్తుంది. ఈ కల్లు అంతా ఎక్కడ తయారవుతుందనే కోణంలో విచారించాలని స్థానికులు కోరుతున్నారు.40 డిపోలలో కల్తీ కల్లు తయారు చేస్తున్నా ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని జనాలు ప్రశ్నిస్తున్నారు. ఈ కల్తీ కల్లు తాగి అనారోగ్యం బారిన పడుతున్నారు. మతిస్థిమితం లేక ఆసుప త్రుల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు రంగంలోకి దిగి కల్తీ కల్లు తయారీని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..



# ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మోసం..!!

**● లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ ● వీఆర్ఏల ధర్నాకు సంఘీభావం తెలిపిన ఎల్ హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ**




**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 03:** ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మోసం జరుగుతుందని లంబాడి హక్కుల పోరాట సంఘం ( ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ ధ్వజమెత్తారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలకు మద్దతుగా ఉంటూ హైదరాబాద్ తీసుకెళ్లి అసెంబ్లీ ముట్టడిస్తాంమని హెచ్చరిస్తూ, వీఆర్ఏల సమస్యలు పరిష్కరించేంత వరకు లంబాడి హక్కుల పోరాట సంఘం ముందు వరుసలో ఉంటూ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు.మంగళ వారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వి ఆర్ ఏ ల ధర్నాకు వెంకటేశ్ అధ్యక్షత జరిగిన ధర్నాను ఉద్దేశించి భీమా నాయక్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాల వయసు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని, ఆ జీవోలో ఉన్న మిగతా 3,797 మంది వీఆర్ఏల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీ ఆర్ ఏలకు పే స్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజా ప్రభుత్వంలో వీఆర్ఏలకు న్యాయం చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను, రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి, మా సమస్యలు పరిష్కరించాలని విన్నవించిన ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన ఇవ్వకుండా వీ ఆర్ ఏలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 81,85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో 16 నెలలుగా వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు అన్యాయం చేయడం అంటే ప్రభుత్వం తమ గోతులు తాము తవ్వుకున్నట్టే అని అన్నారు.జీవోలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకున్న అర ఎకరం, ఎక్కడ భూమిని రాసి ఇచ్చారు, అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయల వాటా కింద ఇచ్చారు, ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా మానసికంగా వీఆర్ఏ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నసంఘటనలు జరిగిన యని ,ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 208 మంది పైగా వీఆర్ఏలు మరణించరాని, కానీ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు.తక్షణమే వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమరశిల పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిస్తూ దానికి మా లంబాడి హక్కుల పోరాట సంఘం ముందు వరుసలో ఉండి ప్రధాన నాయకత్వం వహిస్తుందని అవసరమైతే వీఆర్ఏలను సమీకరించి అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర వికలాంగుల విభాగం అధ్యక్షులు బాణోతు రాందాస్ నాయక్,బాలు నాయక్,శ్రీను నాయక్,కిరణ్ వీఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**● పాల్గొన్నా రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ, పంచాయితి రాజ్ శాఖ మంత్రి సీతక్క ● కాళ్ళు లేని వికలాంగులకు కృత్రిమ కాలుని స్వయంగా తొడిగిన మంత్రి సీతక్క, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య**






**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 03 :** వికలాంగుల సంక్షేమ, సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం మంగళవారం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ, శిశు సంక్షేమ, పంచాయితి రాజ్ శాఖ మంత్రి సీతక్క, వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొని ప్రసంగించారు. సీతక్క మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న వికలాంగులు అందరు డిసెంబర్ 3ను పండుగ రోజులా జరుపుకోవడం చారిత్రక అంశం అన్నారు. వైకల్యంతో బాధపడకుండా ఆత్మ స్థైర్యంతో ప్రపంచాన్ని జయించిన వికలాంగులు మానవాళికి ఆదర్శం అన్నారు. కేంద్రం పెన్షన్ ను 300ల నుండి 3వేలకి పెంచాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత 11 సం.లుగా ఒక్క రూపాయి కూడా పెంచకపోవడం దారుణమని అన్నారు. త్వరలోనే కేంద్రం పెన్షన్ పెంచేలా కేంద్రమంత్రులు, బిజేపి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలు బిజేపిపై వత్తిడి తేవాలన్నారు. తాము త్వరలోనే పెన్షన్ పెంచడంతో పాటు వికలాంగులకు ఆర్దికంగ ఆదుకుంటామని అన్నారు. ఇప్పటికే జాబ్ పోర్టల్ కూడా ప్రారంభించామని రాబోయే 4 ఏండ్లలో ఎన్నడు లేనివిధంగా వికలాంగుల సంక్షేమంలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని అన్నారు. ఎన్నడు లేని విధంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యారేజ్ ఇన్సెంటివ్ లకు రూ.10కోట్ల కేటాయింపులు చేసిందనీ మొత్తం వికలాంగుల సంక్షేమానికి రూ.87 కోట్ల 81 లక్షలు కేటాయించిందని ఆన్నారు. ఉద్యోగాలలో 4శాతం, సంక్షేమంలో 5 శాతం రిజర్వేషన్ అమలు పరుస్తామని తెలియజేశారు. ముత్తినేని వీరయ్య స్టేట్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ హ్యాండీ కాపిడ్ డిపార్ట్మెంట్ తెలంగాణ వికలాంగుల సంక్షేమ శాఖ నీ, వికలాంగుల కార్పొరేషన్ నీ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీనే అని, మొదట పెన్షన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అనీ, నెలసరి పెన్షన్ నీ అమలు చెసింది కాంగ్రెస్ పార్టీ నే అనీ, ఉపాధి హామీ పథకం తెచ్చాక వికలాంగులకు 100 రోజులు పని కల్పించింది కాంగ్రెస్ పార్టీ నేనని, వికలాంగులు హక్కుల చట్టం-2016 నీ ఏకసభ్య కమిషన్-2011 ద్వారా రూపొందించిందన్నారు. కాంగ్రెస్ పార్టీనే అనీ,వికలాంగులకి విద్యలో, ఇండ్లలో రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అనీ అసలు ఇప్పటి వరకు వికలాంగులకి అమలవుతున్న చట్టాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాబోయే 2 నెలల్లో వికలాంగులకు వేల మందికి ఉచితంగా 40 శాతం వైకల్యానికి సహాయ ఉపకరణాలు పంచుతామని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో నెలకొన్న వికలాంగుల సమస్యలు, వికలాంగ ఉద్యోగుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. వికలాంగుల కార్పొరేషన్ లో మొదటి 100 రోజుల్లోనే మేనేజ్మెంట్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి సమూల మార్పులు చేస్తూ ప్రక్షాళన చేశాం ఆన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల ఆత్మ బంధువు రేవంత్ రెడ్డి అని, నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చే ప్రాజా పాలన తెచ్చారన్నారు. ఈ ఒక్క సం.లోనే 87 మందీ ప్రభుత్వ హాస్టళ్లలో ఉండే వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వికలాంగుల అందరినీ మంత్రి, ఛైర్మెన్ లు అభినందించారు. వివిధ రంగాలలో అద్భుత విజయాలు సాధించి, రాష్ట్రస్థాయి అవార్డ్స్ పొందిన 21 మందీ వికలాంగులను మంత్రీ, చైర్మన్ మెమెంటో, ప్రైజ్ మనీ, శాలువాతో ఘనంగా సన్మానించారు.శాఖ సెక్రటరి అనితా రామ చంద్రన్, శాఖా డైరెక్టర్ శైలజ, జీఎం ప్రభంజన్ రావ్, వేల మందీ వికలాంగులు, వికలాంగుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వారీ కార్య వర్గాలు పాల్గొన్నాయి.

# విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించండి

**● రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**● విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**● సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది**

**● నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు**

**● గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 03:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి .విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డిఈ రాంబాబు, పాలకుర్తి ఏడిఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను ఎంమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతో ందని తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలకుర్తి మండలం లో 400 మిడిల్ పోల్స్, కొడకండ్లలో 300 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు పాలకుర్తి మండలంలో తొర్రూరు, మల్లంపల్లి, ముత్తారం గ్రామాల్లో మూడు సబ్ స్టేషన్లను మంజూరు చేయించామని, వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ సమీక్షలో పాలకుర్తి అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు రాంబాబు, రాకేష్, మన్విత ఏవో గోపాల్ రెడ్డి. వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## 8న మానుకోట మార్కెట్ చైర్మన్‌గా ఇస్లావత్ సుధాకర్ ప్రమాణ స్వీకారం...!



**తొలి అక్షరం/కురవి, డిసెంబర్03:** ఈ నెల 8వ.తారీఖు ఆదివారం రోజున మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ నాయక్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం మహబూ బాబాద్ వ్యవసాయ మార్కెట్ లో ఉంటుందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.మహబుబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ లు హాజరు అవుతారని కావున కురవి.డోర్నకల్.సీరోలు మండలాల కాంగ్రెస్ మండల నాయకులు.. గ్రామ నాయకులు. అభిమాను లు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమం ను విజయవంతం చేయాలని అంబటి వీరభద్రం గౌడ్ కోరారు.

## ఫోటోగ్రాఫర్ సాయి కుటుంబం సభ్యులకు ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/ఖానాపూరం, డిసెంబర్ 03:** ఖానాపూరం మండలంలో కొత్తూరు గ్రామనికి చెందిన కాతం సాయి గత వారంరోజులకు క్రితం రోడ్డుప్రమాదంలో మరణించారు. తోటి ఫోటో గ్రాఫర్‌కు ఖానాపూరం మండల అసోసియేషన్ ఆధ్వర్యం లో సాయి కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పి వారి కుటుంబం నికి మావంతు గా క్వింటా బియ్యం అందివ్వడం జరిగింది. మండల అసోసియేషన్ అధ్యక్షులు స్వామి, ఉపఅధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి కుమార్, గౌరవ అధ్యక్షులు శ్యామ్, మరియు సభ్యులు రవి ఫరిద్ శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్, రాజు, నాగరాజు, వెంకటేష్, శ్రీను, సతీష్,రమేష్, జె.శ్రీను ,కోటి,ఏ, శ్రీను, రాజేష్ మిగత అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన జిట్టవేణి రేవంత్‌ను అభినందించిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి



**తొలి అక్షరం/రామడుగు, డిసెంబర్ 3:** ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 27వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 28 నవం బర్ నుండి డిసెంబర్ 1 వరకు శ్రీ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్, బలేవాడి, పూణే, మహారాష్ట్ర లో జరిగిన కరాటే పోటీల్లో జిట్టవెని రేవంత్ తండ్రి వెంకటేశం రామడుగు నివాసి 6వ తరగతి విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు. ఇతని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ అభిషేక్ మహంతి ట్రెనుడ్ వసుంధర యాదవ్ కరాటే గ్రాండ్ మాస్టర్ శ్రీ హన్ కె. వసంత్ కుమార్ కరాటే కోచ్ క్యాస రాజశేఖర్ ఉచిత కరాటే శిక్షణ నిర్వాహకులు నేషన ల్ హ్యూమన్ రైట్స్ సామాజిక న్యాయం సామాజిక సేవ చొప్పదండిఅధ్యక్షులు జెట్టిపల్లి అనీల్ కుమార్ అభినందించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**తొలి అక్షరం/టేకుమట్ల, డిసెంబర్ 3:** టేకుమట్ల మాజీ సర్పంచ్ పెరుమాండ్ల లింగయ్య గౌడ్ మనమరాలు.ఆకృతి ( పెద్ద బిడ్డ స్వర్ణలత- కర్ణకర్ దంపతులు కూతురు) మొదటి జన్మదిన వేడుకలు మంగళవారం హనుమకొండలో జరగగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై, చిన్నారి చేత కేక్ కట్ చేయించు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపిక అంద చేశారు.వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్,యువజన నాయకుడు బొల్లపల్లి శ్రీకాంత్,తదితరులు హాజరై చిన్నారి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

